Regd No H/NL 18
విడిప్రతి 40 పైసలు
శుక్రవారం 21-11-75

JAYARADHA
**Rice Wet Grinders**
Suitable for Homes, Hotels, Hostels Etc.,
★ Compact & Various Sizes
★ Trouble free Long Service
★ Low Current Consuption
— Contact —
Vijey Enterprises
PHONE 1058
8, A. C. Buildings,
Trunk Road - NELLORE.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

చూడండి! నెల్లూరు
శేష్‌మహల్‌లో
దేవుడులాంటి మనిషి
(కలర్)
21-11-75 నుండి ప్రతిరోజు ఆటలో
21-11-75 తేది 5 ఆటలు
ఉ. 8-45 మ. 11-30 మ. 2-45
సా 6-30 రా. 9-45
రంగమహల్‌లో
తోటరాముడు
రోజూ 3 ఆటలు

# ఆంధ్ర రాజధాని పులకరించింది!



ప్రధానమంత్రి ఇందిరాగాంధి రాజధాని సందర్శనం మొత్తం రాష్ట్ర ప్రజానీకాన్నే ప్రభావితం చేసింది; ప్రజలను ఉత్తేజితులను చేసింది అనడంలో సంశయంలేదు. నిజానికి ఆమె రాజధానిలో ఉన్నది ఎనిమిది గంటలు మాత్రమే. అయినా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి అమోఘమయిన విజయాన్ని సాధించిన నాటికంటె ఈనాడు ఆమెకు ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన స్వాగతం అపూర్వం; బ్రహ్మాండమైనది; ఓహో అనిపించింది. సుప్రీంకోర్టు ఆమె ఎన్నికను ధృవీకరిస్తూ ఇచ్చిన తీర్పు తర్వాత 'విజయేందిర' గా సందర్శించిన రాష్ట్రం మనదే కావడంచేత యీస్వాగతం కూడా సందర్భోచితంగా వుంది. మరి అత్యవసరపరిస్థితి ప్రకటన తర్వాత మన రాష్ట్రానికి ప్రధాని రావడం యిదే ప్రథమ పర్యాయం.

ఊరంతా ఉత్సాహంతో పులకరించి పోయింది. రెండురోజుల ముందునుండి ఎక్కడ ఏమూలకువెళ్ళినా ప్రధాని రాజధాని రాక సన్నాహాలగూర్చి సంభాషణలే వినవచ్చాయి. ప్రధాని రేపు వస్తుందనగా రాజధానిలో ముఖ్యవీధుల చక్కగా అలంకరించబడ్డాయి. ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రతిబింబిస్తూ స్వాగతపు ఆర్చీలు నిర్మాణమయ్యాయి. వజేలు-ప్రకాశం విగ్రహాల మధ్య వున్న గన్ పార్కుతోసహాగల ప్రాంగణం, హుసేన్ సాగర్ టాంక్ బండ్ పొడవునా దేదీప్యమానంగా లైట్లు అమర్చారు.

ముఖ్యమంత్రి వెంగళరావు స్వయంగా యీ స్వాగత సన్నాహాలు పర్యవేక్షించారు. ఆర్. టి. సి. బస్సులో కండక్టరు సీటులో

—కొరవ 7 వ పేజీలో

## ఎన్నికలా? ఎమర్జెన్సీ పొడిగింపా?

ఈ రెండు ప్రశ్నలమీద ఢిల్లీలో తీవ్రంగా ఆలోచనలు, ఊహాగానాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.


ఎమర్జెన్సీవల్ల అనుకూలమైన వాతావరణం ఏర్పడింది కాబట్టి, ప్రధాని పలుకుబడి పూర్వపుస్థాయికి వచ్చింది కాబట్టి ఎమర్జెన్సీ రద్దుచేసి ఫిబ్రవరిలో ఎన్నికలు పెట్టడం బాగుంటుందని కొందరి అభిప్రాయమట.


గత వర్షాకాలం పార్లమెంటులో మూడువంతులకు మించినబలం వచ్చినా ఏమీ చేయలేకపోయామని; ఈ సారి కూడా అంతబలం వచ్చినా ఏమీ చేయలేమని; ఈ ఎమర్జెన్సీలోనే సామాన్య ప్రజల సంక్షేమానికి అవసరమైన శాసనాలు, చర్యలు, రాజ్యాంగ సవరణలు అన్నీచేసి, ఆపిమ్మట ఎన్నికలకు పోవడం ఉచితంగా వుంటుందని మరి కొందరి అభిప్రాయమట ఇంకో సంవత్సరంపాటు ఎమర్జెన్సీపొడిగించాలనేది ఈ ఆలోచనాపరుల అభిప్రాయం.

బహుశా జనవరి మొదటిపక్షంలో పార్లమెంటు సమావేశం కాబోతున్నది. ఫిబ్రవరిలో ఎన్నికలంటే జనవరిలో పార్లమెంటు సమావేశమవుతుందా అని కొందరి అనుమానం. అందువల్ల ఫిబ్రవరిలో ఎన్నికలుండకపోవచ్చునని వీరి ఊహ. ఇక మిగిలింది—ఎన్నికలు ఫిబ్రవరిలో కాకుండా కొన్ని మాసాలు వాయిదా వేయడమో; లేక కొందరు సూచిస్తున్నట్లు ఒక సంవత్సరంపాటు ఎమర్జెన్సీని పొడిగించి తర్వాత ఎన్నికలకు పోవడమో జరగాలి. కడకు రెండవదేజరగవచ్చు—నని రాజకీయజ్ఞుల ఊహ.

**Real Better things Come From The House of VIJEY**

Vijey




**VIJEY ENTERPRISES**
విజె ఎంటర్ ప్రైజెస్
8. ఎ. సి. బిల్డింగ్సు - ట్రంకురోడ్డు
నెల్లూరు.
ఫోన్: 1058

# వేరుశనగ తెగుళ్లు-వాటినివారణ


శ్రీ పి. సుబ్రహ్మణ్యం
ఎం. ఎస్. సి
(రిసర్చిస్కాలర్)

మనదేశంలో మొత్తం అన్ని రాష్ట్రాలలో కలిపి సుమారు 73 లక్షల హెక్టారుల వేరు శనగ పంటను వేస్తున్నారు (1971–1972 ప్రభుత్వ సర్వేల ప్రకారం). అందులో సుమారు 16 లక్షల హెక్టారుల భూమి మన రాష్ట్రంలోనే వున్నది. సంవత్సరానికి సుమారు 61 లక్షల టన్నుల కాయలను దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి ఉత్పత్తి చేయగా అందులో సుమారు 13 లక్షల టన్నుల కాయలవరకు మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ఇటీవల జరిగిన ప్రభుత్వ సర్వేల ప్రకారం మనరాష్ట్రం భూమిసాగులో రెండవస్థానాన్ని, ఉత్పత్తిలో మొదటిస్థానాన్ని అలంకరిస్తుంది. మనరాష్ట్రంలో పండే మొత్తం పంటలో సగానికి పైగా రాయలసీమ జిల్లాలనుండే వస్తుంది. రాయలసీమ రైతులకు ఇది ముఖ్యమైన పంట. ఖరీఫ్ సీజనులో అయితే వర్షాధారపు పంటగా వేస్తారు. నీటి సౌకర్యమున్న ప్రాంతాలలో, అంటే బావివసతి గాని, బోర్ వెల్ వసతిగాని ఉన్నప్రాంతాలలో అయితే రబీ పంటగాకూడ వేస్తారు. ఇది ఏమైనా కొన్ని ఇతర దేశాలతో ముఖ్యంగా నైజీరియా, సుడాన్, యుగాండా, అమెరికావంటి దేశాలతో పోల్చిచూసుకుంటే మనదేశంలో పంట దిగుబడి చాల తక్కువ. అందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. భూసార పరిస్థితులైతేనేమి, వాతావరణ పరిస్థితులైతేనేమి- ఇట్లా ఎన్నో కారణాలు ఉండవచ్చు. వీటన్నిటితోబాటు తెగుళ్ళు. ఈ తెగుళ్ళు కీటకములవల్లను లేదా శిలీంధ్రముల (Fungi) వల్లనైనను రావచ్చును. తెగుళ్లు ఎట్లాంటివైనాసరే, దానికి సంబంధించిన శాస్త్రీయ పరిశోధనల ఫలితాలు ఈనాడు ఎన్నో అందుబాటులో వున్నాయి. వాటిని ఉపయోగించి సత్ఫలితాలను పొందడం అనేది కేవలం రైతుల మీదనే ఆధారపడివున్నది.


## నల్లమచ్చ తెగులు

వేరుశనగ పంటను సర్వనాశనంచేసే అతిభయంకరమైన తెగులు. దీనినే ఇంగ్లీషులో 'టిక్కా లీఫ్‌స్పాట్' లేక 'సెర్కోస్పొరా లీఫ్‌స్పాట్' అని అంటారు. శిలీంధ్రములవలన వచ్చే తెగుళ్ళన్నింటిలోనూ అతిముఖ్యమైనది. ఈ తెగులువలన 20 నుండి 60 శాతంవరకు పంటదిగుబడి తగ్గిపోతుంది. ఇది ఏ దశలోనైనా రావచ్చును. ముఖ్యంగా పంటచివరిదశల్లో కనబడుతుంది; కాని అనుకూలమైన వాతావరణ పరిస్థితులు కలిగినప్పుడు మొక్కలు మొలిచిన 20 రోజులకే ఈతెగులువస్తుంది. పంట చివరి దశల్లో ఉన్నప్పుడు వస్తే ఫరవాలేదుగాని ముఖ్యంగా పూత పూసే దశల్లో వస్తే పంటకు అపారమైన నష్టం కలుగుతుంది. ముందుగా ముదురాకులపై నల్లని చుక్కలు కనుపిస్తాయి (చిత్రంలో చూపిన విధంగా). క్రమేణా ఈచుక్కలు లేత ఆకులపైనను, కొమ్మలపైకూడ వ్యాపిస్తాయి. వాతావరణంలో తేమ ఎక్కువగాను, ఉష్ణోగ్రత తక్కువగాను (ఈపరిస్థితులు సాధారణంగా వర్షాలవల్లను మంచువల్లను వస్తాయి) ఆకులపైన ఈ చుక్కల సంఖ్య ఎక్కువై ఒకదానికొకటి కలుసుకొని చివరకు ఆకునంతా వ్యాపించి ఆకు రాలిపోయేట్టు చేస్తుంది. చివరకు పొలంలో కేవలం కొమ్మలుమాత్రమే మిగులుతాయి. ఇట్లాంటి పరిస్థితులలో కాయల దిగుబడి తగ్గిపోతుంది. మిగిలిన ఆ కొద్దికాయలుకూడ తరకలుగా ఉంటాయి

—కొరవ 10 పేజీలో



నల్లమచ్చతెగులు వ్యాపించివున్న వేరుశనగమొక్క. ముఖ్యంగా ముదురు ఆకుల పైన ఈమచ్చ ఎక్కువగావుండి క్రమేణా ఆకంతా నల్లబడి ఎండిపోతుంది.




# 150 ఏళ్ల నాటి వీధిబళ్లు-చదువు సంధ్యలు

వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర
— అనువాదం —
డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

1820 లో మద్రాసులోని స్కూలుబుక్ సొసైటీకి మెంబరుగా నన్ను నామినేట్ చేశారు. ఈ నియామకంగూర్చి సదర్, ఫౌజుదారీ అదాలత్ కోర్టు రిజిష్ట్రారులో వారు నాకీవిధంగా తెలియచేసినారు.

సుబ్బారావు,

స్కూలుబుక్ కమిటీవారు చేసిన తీర్మానానికి అంగీకారం తెలియచేస్తూ ఆస్కూల్ బుక్ సొసైటీ సెక్రెటరీ, ఆకమిటీలో నిన్ను మెంబరుగానియమిస్తూ వ్రాసినలేఖను ఇందుతోటపాటు పంపుతున్నాను. మనం గురువారం కలుసుకొన్నప్పుడు ఈ విషయం గూర్చి మాట్లాడుకొన్నాను. ఇది నాకెంతో సంతోషం కలిగిస్తున్నది.

సీ

8 ఆగస్టు 1820 (సం) జి.డి.సి. గ్రీన్‌వే.

7 ఆగస్టు 1820

మద్రాసు స్కూల్ బుక్ సొసైటీ సెక్రటరీ, సదర్ అదాలత్ కోర్టు ఇంటర్‌ప్రిటర్ అయిన సుబ్బారావుకీవిధంగా తెలియజేయవలసిందిగా ఆదేశింపబడ్డాను దాని మేనేజింగ్ కమిటీ సభ్యులు కమిటీ కార్యక్రమాలలో, జరిగేనే చర్యలలో సుబ్బారావు సలహాలు, సహాయం పొందవలెనని వాంఛిస్తున్నారు. కమిటీ మీటింగులకు ఆయన హాజరుకావలసిందిగా అర్థిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఆయనకు ముందుగానే తెలియజేయడం జరుగుతుంది. సుబ్బారావు స్వశక్త్యానుసారంగా వారు కోరిన సహాయం, సమాచారం అందజేయవలసిందని కోరుతున్నాము. వచ్చే శుక్రవారం ఉదయం పదిగంటలకు కోటలోని ఎకౌంటెంటు జనరల్ ఆఫీసులో ఇటు తరవాత మీటింగు జరుగుతుంది.

1820 నవంబరు 22వ తేదిన మద్రాసు స్కూలుబుక్ సొసైటీవారికి నేను సుదీర్ఘమైన లేఖ వొకటి వ్రాశాను. దీని నకలు ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

నా దేశీయులు నా జాతి జనులు విద్యా విషయికంగా ఎంత లోపభూయిష్టమై, అసంతృప్తికరమైన పరిస్థితులలో వున్నారో ఆ విషయికంగా నాలోని సంవేదన నన్ను ఈ ఉత్తరం వ్రాయడానికి ప్రేరేపించిందని చెప్పడం ఇక్కడ ఉచితమనుకుంటాను.

అయ్యా,

1 ఇక్కడి విశదపూర్వకంగా నేటి దేశీయ విద్యావిధానంలోని లోపభూయిష్టమైన పద్ధతులనుగూర్చి విన్నవించుకోవడానికి అనుమతి దయచేసిందిగా అర్థిస్తున్నాను. స్కూళ్ళలో వాళ్ళు ఏవిధంగా విద్య నభ్యసిస్తున్నారో ఆ సమాచారం, ఆ పరిస్థితులను మెరుగుపరచే ప్రత్యామ్నాయమార్గాలు సూచించడమూ ఇప్పటి నియమ నిబంధనలు తగినవిధంగా సవరించడమూ, ఈ లేఖ ఉద్దేశం. ఇప్పుడు నేను వెలువరించబోయే అభిప్రాయాలూ, సూచనలు భాషా సారస్వతాల అభివృద్ధికి, సక్రమావగాహనకూ తోడ్పడతాయనుకుంటాను. వీటికి సొసైటీవారి అంగీకారం లభిస్తుందనుకుంటాను

2. మద్రాసులో అధికసంఖ్యలోనే స్కూళ్ళు వున్నాయి. ప్రతివీధిలోనూ ఇటువంటి స్కూలొకటి కనపడుతుంది. ఈ స్కూలుకు ఒక ఉపాధ్యాయుడు పెద్దరికం వహిస్తాడు. హిందూసంఘంలోని వివిధ కులాల వాలరకు కనీసం ముగ్గురికైనా తగ్గకుండాను, యాభైమందికి మించకుండాను ఈస్కూళ్ళలో విద్యాభ్యాసం చేస్తుం

—కొరవ 9వ పేజీలో

